
మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మే 5 : రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్ల మెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని బొజ్జన్నపేట, కౌసల్యాదేవిపల్లి, జయపురం, బక్క తండా, బాసుతండా, కొమ్ములవంచ, రుప్లాతండా, నర్సింహులపేట, పడమటి గూడెం, వంతడుపుల, లోక్యాతండా, తదితర తండాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడారు. కాళేశ్వర జలాలను సమగ్రంగా ఉపయోగించుకోలేక రాష్ట్రంలో యాసంగి పంటలు ఎండిపోయేలా చేసి, రైతులను కష్టాల పాలు చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ. 15 వేలు, రైతుబంధు, కౌలు రైతులకు రూ.15 వేలు అందాయా? అని రైతులను అడుగగా, అందరూ ముక్తకంఠంతో అందలేదంటూ సమాధానం చెప్పారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఆకేరువాగు ఎండిపోయి రైతులు పెద్దఎత్తున నష్టపోయారన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ ఎంతో మంది పేద ప్రజలకు అండగా ఉంటున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మద్దతు ధరతో పాటు రూ . 500 చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైనం దేవేందర్, వైసీపీ దేవేందర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, రవి, సత్తిరెడ్డి, శంకర్‌గౌడ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భిక్షంరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కిషన్‌నాయక్, రామన్న, జగదీశ్, చంద్రశేఖర్, వీరన్న, లింగయ్య పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు కృషి చేయాలి

కొత్తగూడ, మే 5 : పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ ఎస్‌డీపీవో తిరుపతిరావు అన్నారు. కొత్తగూడ మం డలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లయిన కొత్తపల్లి, పొగుళ్లపల్లి, మొండ్రాయిగూడెం, గుండంపల్లి, వేలుబెల్లి గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను ఆయనఆదివారం సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీఐ బాబరావు, కొత్తగూడ ఎస్సై దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

బయ్యారం, మే 5: గంజాయి తరలిస్తున్న ఓ బాలుడిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మౌలానా కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంకు వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఓ బాలుడు అనుమానాస్పదంగా కనిపించాడు. అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా అతడి దగ్గర ఉన్న బస్తాలో చింతపండు, గంజాయి ఉన్నట్లుగా ఒప్పుకున్నాడు. చింతపండు మధ్యలో గోధుమ రంగు ప్లాస్టిక్ టేప్‌తో చుట్టిన 5 కట్టలో 9.560 కిలోల గంజాయి దొరికినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

## మార్కెట్‌కు 8 రోజులు సెలవులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా 8 రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి షంశీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7నుంచి 14వ తేదీ వరకు మార్కెట్ బంద్ ఉంటుందన్నారు. ఈ నెల 15న తిరిగి విక్రయాలుప్రారంభిస్తామన్నారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL | FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST. | Case is under investi-gation. | U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct. |
| 2) | Not Applicable | FIR NO.53 OF 2024 Police Station:DUM-MUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT | Case is under investi-gation. | U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and vio-lated Model Code of conduct. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-
**MALOTH KAVITHA**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకుపోతోంది. మహబూబాబాద్‌లో కేసీఆర్ రోడ్ షో నింపిన ఉత్సాహంతో ఊరూరా కార్యకర్తలు నయా జోష్‌తో ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ.. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. పార్లమెంట్‌లో మన గొంతుక వినిపించాలంటే మళ్లీ కవితనే గెలిపించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.


ఇనుగుర్తి : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కేసముద్రంలో..

# ఊరూరా బీఆర్ఎస్ జోష్

- మాలోత్ కవిత తరపున బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం
- ఆప్యాయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు

ఇనుగుర్తి, మే 5 : బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ కేసముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధన కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే కవితను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పింగిలి రజితాశ్రీనివాస్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, గాడుదుల రాజాలు, బూర రజినీకాంత్, పెండ్లి మహేందర్ పాల్గొన్నారు.

**కవిత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం**

కేసముద్రం: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ఆదివారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించడం బీఆర్ఎస్ నేతలకే సాధ్యమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యాయని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల్లో బస్సు ప్రయాణం తప్ప ఏదీ అమలు కాలేదన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరూనాయక్, గుంజపొడుగు కొమ్మన్న, చిట్యాల వీరన్న, మహ్మద్ రఫీ, మిట్టగడుపుల మహేందర్, లలిత, గుగులోత్ భద్రు, నజ్జు, దేవేందర్, కుమారస్వామి, గఫర్, అశోక్, సుధాకర్, శ్రీకాంత్, అరుణ్‌రాథోడ్ పాల్గొన్నారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ కోరారు. ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపాలిటీలోని ఎర్రమట్టి తండా, ట్రంక్ తండాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కార్యకర్తలు అండగా నిలువాలన్నారు. కవిత గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోరగల్ల శరత్, నాయకులు మాన్యుపాట్ని, చంటి, కందుల మధు, రహీం, పచ్చిపాల శ్రీనివాస్, బొగ్ర శ్రీనివాస్, మల్లేశం, వీరయ్య పాల్గొన్నారు. అలాగే తోడేళ్లగూడెంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మథరావు, మాజీ సర్పంచ్ పగడాల అంజయ్య, పిట్టల శ్రీను, భూమా రమేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


డోర్నకల్ : ట్రంక్ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**గంగారంలో..**

గంగారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య కోరారు. ఆదివారం మండలంలోని చింతగూడెం, జంగాలపల్లి, కోమట్లగూడెం గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల ఎన్నికల ఇన్‌చార్జి ఈసం సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ పాలనలోనే సుభిక్షం**

మరిపెడ: కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే కరువు వచ్చిందని జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, మరిపెడ జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కవిత గెలుపును కాంక్షిస్తూ ఆదివారం మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. మున్సిపల్ కేంద్రంలో 13వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి నాయకత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంట్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, కురవి మధు, రమేశ్‌రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భిక్షంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


గంగారం : జంగాల్లపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సూరయ్య


మరిపెడ: ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ శారదారవీంద్రనాయక్

# మోదీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డయ్

మహబూబాబాద్ రూరల్, మే 5 : విద్య, ఉద్యోగ రంగాలను విస్మరించిన మోదీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో కేవలం ధనవంతులకు మాత్రమే న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాలు అణచివేయబడుతున్నాయన్నారు. పేద వర్గాల స్థితిగతులు మారకుండా మరింత పేదలుగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, సతీశ్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విద్వేషాలను సృష్టిస్తున్నది

**మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

మహబూబాబాద్ రూరల్, మే 5 : దేశంలో మతతత్వ విధానాలతో బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని బాలాజీ గార్డెన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 9 సంవత్సరాలు దేశాన్ని పాలించిన మోదీ ప్రభుత్వం నిరుపేదలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, జీ నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, సీతారాం పాల్గొన్నారు.

## బాధితురాలికి పరామర్శ

గార్ల, మే 5: మహబూబాబాద్‌లో కేసీఆర్ నిర్వహించిన రోడ్డు షోకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ముల్కనూర్ వద్ద ఆటో బోల్తాపడి గార్ల మండలకేంద్రానికి చెందిన మాధురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పరామర్శించారు.


గార్ల రైల్వే స్టేషన్ వద్ద కూలిన గోడ

## గాలిదుమారానికి కూలిన గోడ

గార్ల, మే 5: మండలకేంద్రంలో ఆదివారం బలంగా వీచిన గాలులకు గార్ల రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్ద గోడ కూలి పోయినది. అక్కడ ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గంటపాటు గాలి దూమారం వీచింది.

## ఇంటి వద్దనే ఓటు వేసిన వృద్ధురాలు



కురవి, మే 5 : పార్లమెంటు ఎన్నికల్లో వయోవృద్ధులు, ది వ్యాం గులకు కేంద్ర ఎన్నికల సం ఘం ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించింది. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మ ఇంటి వద్దే తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఇందుకోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.


నర్సింహులపేట: ధాన్యంపై కవర్లు కప్పుతున్న రైతులు


కేసముద్రం : నీటిని ఎత్తిపోస్తున్న రైతు

# అకాల వర్షంతో ఆగమాగం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: ఎండవేడిమితో అల్లాడుతున్న జనం.. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. గాలి దుమారంతో పాటు ఉరుములు, మెరుపులతో జిల్లాలో అక్కడక్క డా వర్షం కురిసింది. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బలంగా వీచిన గాలులకు కొన్ని గ్రామాల్లో ఇంటి పై కప్పులు లేచిపోయాయియ. రోడ్లపై చెట్లు విరిగి పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందకు రైతులు టార్పాలిన్లు కప్పారు.


నర్సింహులపేట: ముంగిమడుగు గ్రామంలో..


నర్సింహులపేట: నేలకొరిగిన పొప్పడి చెట్లు


డోర్నకల్ : ఈదురు గాలులకు విరిగి పడ్డ చెట్టు

# కాంగ్రెస్‌కు ఓటుతో గుణపాఠం చెప్పాలి


ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ శ్రీనివాస్

తొర్రూరు, మే 5 : కాంగ్రెస్ మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీకి ఓట్లతో గుణపాఠం చెప్పాలని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మహంకాళి భూపతి, మాజీ సర్పంచ్ ఎన్ శ్రీపాల్‌రెడ్డి, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, గోసంగి భాస్కర్, మొగిలి మల్లేశ్, పల్లె సర్వయ్య, ఎర్రం రాజు, రాగి జగదీశ్వరాచారి, పల్లె యాకన్న, పేరబోయిన ప్రభాకర్, ఆవుల ఉపేందర్, శ్రీధర్‌రెడ్డి, నరేశ్, వినోద్, కృష్ణ, ఎండీ ఇమాన్‌సాబు, ఎండీ ఎర్రమాదారు, గోన శ్రీను, ప్రవీణ్, ముత్తిలింగం, రామస్వామి, శ్రీధర్, మహేశ్, సృష్టి, మహేందర్, సోమేశ్వరాచారి, సోమయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నర్సింహులపేట, మే 5: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 5నెలలు దాటినా హామీలను అమలు చేయడంలో విఫలమైందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మరబోయిన భిక్షంతో పాటు మరో పది మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రెడ్యానాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుగులోత్ లచ్చిరాం, రాందాస్, శ్రీను, వీరన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, నాయకులు సత్తిరెడ్డి, శంకర్‌గౌడ్, కాలు, నర్సయ్య పాల్గొన్నారు.

## నీట్ ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, మే 5 : పట్టణంలోని మహర్షి విద్యాలయం, హోలీ ఏంజెల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. హోలీ ఏంజెల్ పాఠశాలలో 576 మంది విద్యార్థులకు 567 మంది, మహర్షి విద్యాలయంలో 123 మందిగాను 118 పరీక్ష రాసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల అభ్యర్థుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## హోం ఓటింగ్ ప్రశాంతం

డోర్నకల్, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 85 ఏళ్లు పై బడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసే ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. డోర్నకల్ మండలంలో 50 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565